https://teluguislam.net



# పారిభాషిక పదాలు

**1. సహీహ్ :** స్వచ్ఛ సత్య హదీసులు గల గ్రంథం. ఉదా! బుఖారీ ఖుర్‌ఆన్ షరీఫ్ తర్వాత స్థానం స్వచ్ఛసత్య ప్రవచనాల్లో బుఖారీకే దక్కుతుంది. తర్వాత ముస్లిం పేరు వస్తుంది. కావున స్వహీహైన్ అనగా స్వచ్ఛ సత్య ఆధారపూరిత హదీసులు గల రెండు గ్రంథాలు బుఖారి మరియు ముస్లిం.

**2. సిహాహెసిత్తా :** సత్య హదీసులు గల ఆరు గ్రంథాలు : సహీబుఖారీ, సహీముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా. వాటిలో అధిక హదీసుల సత్యస్వచ్ఛమైనవి. కాబట్టి మొదటి రెంటితోపాటు చివరి నాలుగు కూడా సిహాహ్‌సిత్తా అనబడతాయి.

**3. జామిఅ:** ఇస్లాం యొక్క సర్వాంశాలు (విశ్వస విషయాలు, ఆదేశాలు, తఫ్సీర్, స్వర్గం, నరకం మొ॥) సమకూర్చబడిన గ్రంథం జామియా అనబడుతుంది. ఉదా॥ జామి ఎ తిర్మిజీ.

**4. సునన్ :** ఇస్లాం యొక్క ఆదేశాచారాలు మాత్రమే పేర్కొనబడిన గ్రంథం సునన్ అనబడుతుంది. ఉదా॥ సునన్ - ఏ, అబూదావూద్.

**5. ముస్నద్ :** సహాబీలు పేర్కొన్న హదీసులు వారి పేర్ల వరుసక్రమంగా పేర్కొనబడిన గ్రంథం ముస్నద్ అనబడుతుంది. ఉదా॥ ముస్నద్ అహ్మద్.

**6. ముస్తఖ్రజ్ :** ఒక గ్రంథంలో పేర్కొనబడిన హదీసులను వేరే ఆధారాలతో పేర్కొంటే ఆ వేరే ఆధారాలు గల హదీసుల గ్రంథాన్ని ముస్తఖ్రజ్ అంటారు. ఉదా॥ ముస్తఖ్రజ్ లిల్ ఇస్మాఈల్ అలల్ బుఖారీ.

**7. ముస్తద్రక్ :** ఒక హదీసు గ్రంథకర్త తాను నియమించిన నిబంధనల ప్రకారం ఉన్న కొన్ని హదీసులను తన గ్రంథంలో పేర్కొనకపోయిన వేరే గ్రంథకర్త వాటిని పేర్కొంటే అతని గ్రంథం ముస్తద్రక్ అనబడుతుంది. ఉదా॥ ముస్తద్రక్ హాకిం, అనబడుతుంది.

సత్యప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు : మతంలో ప్రతి కల్పితకార్యం బిద్‌అత్ అవుతుంది. ప్రతి బిద్‌అత్ మార్గభ్రష్టత్వమవుతుంది. ప్రతి మార్గభ్రష్టత్వం నరకానికే తీసుకుపోతుంది.

గ్రంథకర్త అబూనఈం ఈ హదీసును హిల్యా అను గ్రంథంలో పేర్కొని, అది స్వచ్ఛ సత్య హదీసు అని రూఢి పర్చారు.

అనారోగ్యానికి మునుపు